తెలుగు డిజిటల్ పత్రిక

# T MEDIA వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

నిజం నిష్పక్షపాతం
సమాజం కోసం
24/7 వార్తలు
డిజిటల్ యుగం
సత్యం మా లక్ష్యం

గురువారం 4 జూన్ 2026

# అగ్నివీర్ అప్రెంటిస్ నోటిఫికేషన్‌కు ప్రకటన విడుదల!

## భద్రతా దళాల్లో చేరేందుకు యువతకు సూపర్ ఛాన్స్

భారత నౌకాదళం అగ్నివీర్ అప్రెంటిస్ 01/2027, 02/2027 బ్యాచ్‌ల కోసం ప్రకటన విడుదల చేసింది. అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానించింది. మరి, ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన విద్యార్హతలు, వయోపరిమితి, ఎంపిక విధానం, అప్లికేషన్‌కు చివరి తేదీ ఎప్పుడు? వంటి పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.



భారత నౌకాదళం
INDIAN NAVY

**ప్రకటన వివరాలు :**

- అగ్నివీర్ (అప్రెంటిస్) 01/2027 బ్యాచ్
- అగ్నివీర్ (అప్రెంటిస్) 02/2027 బ్యాచ్

**ట్రేడులు :**

మెకానికల్, వెల్డర్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, టర్నర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ, మెషినిస్ట్, షీట్ మెటల్ వర్కర్, కార్పెంటర్ తదితర ట్రేడులు అందుబాటులో ఉంటాయి.

**విద్యార్హతలు :**

అభ్యర్థులు గుర్తింపు పొందిన బోర్డు నుంచి పదో తరగతి (మెట్రిక్యులేషన్) పాస్ అవ్వడంలో పాటు ఎవిసీటీ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత ట్రేడ్‌లో ITI సర్టిఫికేట్ పొందాలి.

**వయోపరిమితి :**

- అగ్నివీర్ అప్రెంటిస్ 01/2027 బ్యాచ్‌కు 01 డిసెంబర్ 2004 నుంచి 31 మే 2008 మధ్య జన్మించి ఉండాలి.
- అగ్నివీర్ అప్రెంటిస్ 02/2027 బ్యాచ్‌కు 01 మే 2005 నుంచి 31 అక్టోబరు 2008 మధ్య జన్మించి ఉండాలి.

**స్టైపెండ్ వివరాలు :**

| | |
|---|---|
| మొదటి సంవత్సరం నెలకు | రూ.30,000 |
| రెండో సంవత్సరం నెలకు | రూ.33,000 |
| మూడో సంవత్సరం నెలకు | రూ.36,500 |
| నాలుగో సంవత్సరం నెలకు | రూ.40,000 |

నిబంధనల ప్రకారం సేవానిధి కార్పస్ ఫండ్, ఇతర బెనిఫిట్స్ కూడా లభిస్తాయి.

**దరఖాస్తు విధానం :**

అర్హులైన అభ్యర్థులు ఈ నోటిఫికేషన్‌కు ఆన్‌లైన్ ద్వారా అధికారిక వెబ్‌సైట్‌లో అప్లై చేసుకోవాల్సి ఉంటుంది.

**అప్లికేషన్ ఫీజు :** రూ.60.

**సెలక్షన్ ప్రాసెస్ :**

- స్టేజ్-1: ఇసెట్ (INET)
- స్టేజ్-2: పిఎఫ్‌టి, రాత పరీక్ష
- మెడికల్ ఎగ్జామినేషన్

తుది మెరిట్ జాబితా ఆధారంగా ఎంపిక చేస్తారు.

**ముఖ్యమైన తేదీలు :**

| | |
|---|---|
| ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం | : జూన్ 5, 2026 |
| దరఖాస్తుకు చివరి తేదీ: | : జూన్ 29, 2026 |
| కరెక్షన్ విండో: | : జూలై 6, 2026 |
| స్టేజ్-1 (ఇసెట్ 2026) ఎగ్జామ్ | : ఆగస్టు 2026 |
| రిజల్ట్స్: | : సెప్టెంబర్ 2026 |

గమనిక : జూన్ 5న పూర్తి నోటిఫికేషన్ విడుదల కానుంది. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్ చూడగలరు.

# ఇంటర్ అర్హతతో ఆర్మీలో ఉద్యోగం - ఉచితంగా ఇంజినీరింగ్ విద్య- చివరి తేదీ ఇదే!

## నోటిఫికేషన్ విడుదల చేసిన టీజీపీఎస్సీ

నిరుద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేళ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పలు పోస్టుల్లో భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. ఈ క్రమంలోనే ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.




**పోస్టు పేరు :**

రోడ్లు, భవనాల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సివిల్)

**ఖాళీలు : 222**

- మల్టీజోన్-1లో 112
- మల్టీజోన్-2లో 110

**మల్టీజోన్-1లో జిల్లాలు :**

కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, సిరిసిల్ల రాజన్న, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, కొత్తగూడెం భద్రాద్రి, ఖమ్మం, మహబూబాబాద్, హనుమకొండ (వరంగల్ అర్బన్), వరంగల్ (వరంగల్ రూరల్).

**మల్టీజోన్-2లో జిల్లాలు :**

సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి, జనగాం, మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్.

**విద్యార్హతలు :**

జూన్ 2, 2026 నాటికి గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. లేదంటే అసోసియేట్ మెంబర్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ అర్హత కలిగి ఉండాలి.

**వయోపరిమితి :**

జూలై 1, 2026 నాటికి
18 నుంచి 44 సంవత్సరాల మధ్య.
జననం : 02-07-1982 నుంచి
01-07-2008 మధ్యలో జన్మించాలి.

(SC, ST, BC, EWS, దివ్యాంగులు, ప్రభుత్వ ఉద్యోగులకు నిబంధనల ప్రకారం సడలింపు ఉంటుంది.)

**జీతభత్యాలు :**

నెలకు
రూ.54,220 - రూ.1,33,630

**ఎంపిక విధానం :**

రాత పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల ఆధారంగా పోస్టులకు ఎంపిక చేస్తారు.

**పరీక్ష విధానం :**

మొత్తం 450 మార్కులు

- జనరల్ స్టడీస్ & జనరల్ ఎబిలిటీస్ - 150 మార్కులు
- సివిల్ ఇంజినీరింగ్ : 300 మార్కులు

రాత పరీక్షలో మెరిట్ సాధించిన వారిని సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు పిలుస్తారు.

**దరఖాస్తు ఫీజు :**

- OC, BC : ఆన్‌లైన్ అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.1,000
- SC, ST, దివ్యాంగులు : రూ.500
- ఎగ్జామ్ ఫీజు : రూ.120

నిరుద్యోగులకు పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు.

**దరఖాస్తు విధానం :**

- ఈ పోస్టులకు కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే అప్లై చేసుకోవాలి.
- ముందుగా టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో వన్‌టైం రిజిస్ట్రేషన్ చేయాలి.
- టీజీపీఎస్సీ ID, పుట్టినతేదీ ద్వారా లాగిన్ అయి
- అప్లికేషన్ ఫారం నింపాలి.
- పరీక్ష కేంద్రాన్ని ఎంపిక చేసుకుని ఫీజు చెల్లించి సబ్మిట్ చేయాలి.
- అప్లికేషన్ డౌన్‌లోడ్ చేసుకుని సేవ్ చేసుకోవాలి.

**పరీక్ష కేంద్రాలు :**

హైదరాబాద్,
కరీంనగర్,
ఖమ్మం, వరంగల్,
నిజామాబాద్.

**ముఖ్య తేదీలు :**

- ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: 06-06-2026
- అప్లికేషన్‌కు లాస్ట్ తే దీ: 13-07-2026 సాయంత్రం 5 గంటల వరకు
- పరీక్ష తేదీ (తాత్కాలికంగా): అక్టోబర్ 2026

గమనిక: పూర్తి వివరాలకు అభ్యర్థులు టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ https://www.tspsc.gov.in ను సందర్శించగలరు.